

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 217 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 03, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# వృత్తిధర్మంలో.. ఒత్తిళ్లు!



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఖాకీ యూనిఫామ్ వేసుకున్న ప్రతి పోలీసు అధికారి పక్కద్బందీగా పని చేయాలని తాపత్రయపడతారంటూ డాక్టర్ బరిగెల శివ అభినందించారు. జాతీయస్థాయిలో పోలీస్ వ్యవస్థపై కొనసాగుతున్న బలవంతపు ఒత్తిళ్లు ఏ శాఖలో ఉండవని తేల్చి చెప్పారు. ప్రభుత్వాలకు అనుగుణంగా పనిచేయకపోతే ఐపీఎస్ అధికారులను సైతం రాజకీయ ఒత్తిళ్లు వెంటాడక తప్పడం లేదన్నారు. శాంతిభద్రతల రక్షణలో నిద్రాహారాలు మాని పనిచేస్తున్న పోలీస్ వ్యవస్థపై 11 సంవత్సరాల కాలం పాటు ఎనలేని అపనిందలు

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

వృత్తిధర్మంలో ఒత్తిళ్లు !

పోలీస్ స్టేషన్లను వణికిస్తున్న రాజకీయ పలుకుబడి

ఉన్నతాధికారులను సైతం వదలని రాజకీయ పైరవీలు

భూ సెటిల్మెంట్‌ల కోసం పోలీస్ అధికారులను వేధిస్తున్న రాజకీయ నాయకులు

నాయకుల మాట వినకుంటే పోస్టింగులు ఊడినట్లె

నాయకులను వ్యతిరేకిస్తే సస్పెండ్ లాంటి చర్యలు తప్పట్లేదు

పోలీస్ వృత్తిని రాజకీయ నాయకులు ఆస్తుల సంపాదనకు వాడుకుంటున్నారు

దాడులు చేయించడం వాళ్ళ వంతే కేసులు కట్టించడం వాళ్ల వంతే

ఎక్కువగా నకిలీ గాళ్ళకోసమే పైరవీలు చేస్తున్న రాజకీయ నాయకులు

డైనమిక్స్ లాంటి అధికారులు వీఆర్ఎస్‌ల బాటపడుతున్నారు

పోలీస్ అధికారులు ఒత్తిడి తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు

అక్రమంగా డబ్బు సంపాదన కోసంకేసులు కట్టడం ముమ్మాటికి నేరం : డాక్టర్ బరిగెల శివ



## ఇసుక అక్రమ రవాణా

అంతా.. 'గోపాలుడి' బాధ్యత..!

ఒక్కో ట్రాక్టర్ కు రెండు వేలు నెలవారీ మాములు...

చూసి చూడనట్టు ప్రభుత్వ అధికారులు...

వారికి కనుసన్నుల్లోనే అంత..

ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో ఇసుక దందా...

గతంలో కొత్తూరు వీఆర్ఏ పై దాడి..

"ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించిన గోపాలుడు...."

గోపాలం చేతిలోనే నాలుగు మండలాల స్థాయి అధికారులు..

అందరికీ నెలవారి మాములు..

అనుకున్నదానికంటే అధికంగా వసూళ్లు...

లబ్ధిదారులకు తప్పని ఆర్థిక భారం...

2





## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు

బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం

నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

6

## తమిళనాడులో పవన్‌పై కేసు

6



మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు మాధవ్

## అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలి

ఉమ్మడి నల్గొంగ జిల్లాకు ఇంచార్జి మంత్రిగా రావడం చాలా సంతోషంగా ఉంది

ఉమ్మడి నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

2




## ఉద్యమ నేతకు పరిశోధక ఫలితం



వ్యవసాయ కుటుంబ నేపధ్యం ఉద్యమకారున్ని తయారు చేసింది

తల్లిదండ్రుల ఆశయాన్ని నిలబెట్టిన డాక్టర్ జట్టి రాజేందర్

జట్టి రాజేందర్‌కు రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్

పోరాటాలకు మారుపేరుగా నిలుస్తున్న డాక్టర్ రాజేందర్

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# వృత్తిధర్మంలో ఒత్తిళ్లు !

మొదటి పేజీ తరువాయి

వస్తున్నాయన్నారు.ప్రధానంగా పోలీస్ స్టేషన్లను భూ సెటిల్మెంట్లకు అడ్డాగా మలుస్తున్నారని అపనిందలు వేస్తున్నారన్నారు.ఎంతో కష్టపడి పోలీస్ ఉద్యోగం సంపాదించుకున్న అధికారులు ఉద్యోగంలో చేరాక పడరాని పాట్లు పడుతూ నానా రకాల రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ ఉద్యోగం వదిలేయలేక ఉద్యోగం చేయలేక కేవలం ప్రజా జీవితంలో గౌరవంగా బ్రతకడం కొరకు ఉద్యోగ ధర్మాన్ని కొనసాగిస్తున్నారన్నారు.పోలీస్ స్టేషన్లో నమోదు చేయబడుతున్న ఎఫ్ఐఆర్ కేసులు చాలా మట్టుకు రాజకీయ ఒత్తిల్లతోనే జరుగుతున్నాయన్నారు.సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా అసాంఘిక శక్తులు పైన ప్రభావాన్ని కొనసాగిస్తూ రాజకీయ నాయకులను ప్రదక్షిణలు చేసుకోవడం వల్ల పోలీస్ అధికారులచే లబ్ధి పొందుకుంటున్నారని దీని అంతటికి కారణం రాజకీయ నాయకులు పోలీస్ వ్యవస్థపై కొనసాగిస్తున్న బత్తిల్లే అన్నారు.ఏ పోలీస్ అధికారైనా ఎక్కువ శాతం ఖాకీ యూనిఫామ్ గౌరవాన్ని కాపాడుతూ వృత్తి ధర్మంలో ముందుకు సాగుతారన్నారు.ఏ ప్రభుత్వ శాఖలో చూసిన విచ్చలవిడిగా ఆస్తులు సంపాదించుకుంటూ ఉద్యోగ ధర్మాలను కొనసాగిస్తుండగా కేవలం పోలీసు వ్యవస్థ పైన మాత్రమే అపనిందలు రావడానికి బలమైన కారణం భారత రాజ్యాంగం పోలీస్ అధికారులకు ప్రత్యేక హక్కులను కల్పిస్తూ ప్రజారక్షణను ప్రజా సంక్షేమాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించే విధంగా సమాజానికి విరుద్ధమైన విగాతమైన పనులు చేసే వ్యక్తులను శిక్షిస్తూ నేరాలకు దొంగతనాలకు పాల్పడే వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకొని సమాజాన్ని ప్రజాస్వామ్యాన్ని ప్రజల్ని కాపాడే హక్కులను కేవలం పోలీసు వ్యవస్థకు మాత్రమే అనుగ్రహించబడిందన్నారు.అందువల్లనే ఏ రాష్ట్ర ప్రభుత్వంలోనైనా అన్ని ప్రభుత్వ శాఖల కన్నా పోలీస్ శాఖకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని గుర్తుకు చేశారు.భారతదేశ వ్యాప్తంగా 11 సంవత్సరాల కాలం పాటు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల మార్పుల వల్ల ప్రభుత్వాలు పోలీస్ అధికారులను రాజకీయ స్వార్థాల కోసం ఉపయోగించుకుంటూ ఉండడం పోలీస్ వృత్తిపై ప్రజలకు పూర్తిగా నమ్మకం సన్నగిల్లుతుందన్నారు.ఏ పోలీస్ స్టేషన్లో చూసిన ఎక్కువ శాతం సివిల్ తగాదాలకు సంబంధించి ఆస్తుల సగదాలకు సంబంధించి భూముల తగాదాలకు సంబంధించి వ్యాపారాల తగాదాలకు సంబంధించి ఆస్తుల పంపకాల తగాదాలకు సంబంధించి గొడవలు అల్లర్లు దొంగతనాలు మర్డర్లు మానభంగాలు నకిలీ విత్తనాల అమ్మకాలు ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వ్యక్తులపై కేవలం పోలీస్ శాఖ మాత్రమే ఉక్కుపాదం మోపుతూ సమాజాన్ని రక్షించే బాధ్యతను పోషిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఏ పోలీస్ స్టేషన్లో చూసిన ఏదో ఒక ఎస్సై స్థాయి అధికారి భూ సెటిల్మెంట్లకు పోలీస్ స్టేషన్లను కేంద్ర బిందువుగా మారుస్తూ భూముల కేసులను విచారణ కొనసాగించేందుకు డబ్బులు పెట్టుకుని పోస్టింగులు తెచ్చుకుంటూ ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో భూమాఫీయాలను పెంచి పోషిస్తున్నారన్నారు.భూ కబ్జాలపై కొంతమంది ఎస్సైలు కడుతున్న కేసులను పూర్తిస్థాయి విచారణకు తీసుకొస్తే తప్ప సమాజంలో అక్రమ కేసుల నిలుపుదల ఆగదన్నారు.పోలీస్ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారాన్ని చేరవేయుటలో దిద్దాలుగా మారిన కొంతమంది ఎస్సైలు పోలీస్ వృత్తిని ఆసరాగా వాడుకుంటూ ఎక్కడలేని దందాలు కొనసాగిస్తున్నారు.పోలీసు వ్యవస్థపై ప్రభుత్వాలకు ప్రత్యేకమైన దృష్టి ఉంటుందని దానిని రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్షాల మీద పగ తీర్చుకోవడం కోసం కొంతమంది పోలీసు అధికారులను పావులుగా వాడుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వ్యవస్థను పటిష్ట పరుస్తున్న తీరు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నప్పటికిని స్టేషన్లో ఎస్సై స్థాయి అధికారులు కడుతున్న అక్రమ కేసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఘోరంగా బదునం చేస్తున్నాయన్నారు.భూ కబ్జాదారుల కోసం ప్రయాస పడుతున్న ఎస్సై ల జాబితాలు ఉన్నతాధికారులు బయటకు తీయాలన్నారు.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా పోలీస్ ఉన్నతాధికారులపై విపరీతమైన ఒత్తిళ్లు పెరుగుతున్నాయని అందులో భాగంగానే కొంతమంది ఉన్నతాధికారులు బదిలీల బాధపడుతూ మరి కొంతమంది అధికారులు వృత్తినే వదిలేసుకునే స్థాయికి చేరువయ్యారన్నారు.ఉన్నత స్థాయిలో ఆల్ ఇండియా పోలీస్ సర్వీస్ అధికారులుగా ఎంపికయ్యాక దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పోలీసు వృత్తికి గర్వకారణమైన ఉద్యోగ ధర్మాన్ని కొనసాగిస్తున్న ఐపీఎస్ స్థాయి లాంటి అధికారులపై రాజకీయ నాయకులు పెత్తనాలు చెలాయించడమే కాకుండా రాజకీయ పలుకుబడితో ఐపీఎస్ అధికారులను అణచివేస్తున్నరన్నారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీస్ శాఖ పైన ఇలాంటి రాజకీయపరమైన ఒత్తిళ్లు కొనసాగడం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేయడమేనన్నారు.రాజకీయ స్వార్థం ముదిరిపోతుండడం వల్లనే ఐపీఎస్ అధికారులను రాజకీయ నాయకులు టార్గెట్ చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐపీఎస్ అధికారులు అత్యంత ప్రతిభను కనబరుస్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐపీఎస్ అధికారులు విపరీతమైన ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారన్నారు. రాజకీయ నాయకుల సిఫారసు లేఖలు లేకుండా పోలీస్ ఉన్నతాధికారులు శాఖపరమైన నాణ్యత కలిగిన అధికారులకు ప్రజారక్షణ భద్రతను కాపాడే విధంగా పోస్టింగులు కల్పించే చట్టం నూతనంగా ఏర్పడితే మినహా రాజకీయ నాయకులకుల కబంధ హస్తాల్లో పోలీస్ పోస్టింగులు ఉన్నంతకాలం ప్రజాస్వామ్యం కన్నీరు పెట్టక తప్పదన్నారు.

# ఇసుక అక్రమ రవాణా

**అంతా.. 'గోపాలుడి' బాధ్యత..!**
**ఒక్కో ట్రాక్టర్ కు రెండు వేలు నెలవారీ మాములు...**
**చూసి చూడనట్టు ప్రభుత్వ అధికారులు... వారికి కనుసన్నల్లోనే అంత..**
**ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో ఇసుక దందా...**
**గతంలో కొత్తూరు వీఆర్ఏ పై దాడి..**
**"ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించిన గోపాలుడు...."**
**గోపాలం చేతిలోనే నాలుగు మండలాల స్థాయి అధికారులు.. అందరికీ నెలవారి మాములు..**
**అనుకున్నదానికంటే అధికంగా వసూళ్లు...**
**లబ్ధిదారులకు తప్పని ఆర్థిక భారం...**

పర్వతగిరి(జై భీమ్ న్యూస్)

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 400 చదరపు అడుగుల్లో నిర్మించుకునే ఒక్కో ఇంటికి 24 క్యూబిక్ మీటర్లు అంటే 8 ట్రాక్టర్ల ఇసుక వే బిల్ లేకుండా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బేస్మెంట్ లెవల్లో 2,రూఫ్ లెవల్లో 2, స్లాబ్ లెవల్లో 2,ఫినిషింగ్ లెవల్లో మరో 2 ట్రిప్పులు అందించాల్సి ఉంటుంది...ప్రస్తుతం మండలంలోని ఆకేరు వాగు నుండి రోల్లకల్ నారాయణపురం నుంచి ఇసుక పొద్దంతా యథేచ్ఛగా తరలిస్తున్నారు. అధికారులు పట్టుకుని పరిశీలిస్తేనే అది అక్రమమా..? సక్రమమా..? అనేది వెలుగులోకి వస్తుంది. అందుకు అనుగుణంగా పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను పరిశీలించి అవసరమైన మేరకు కూపన్లు జారీ చేయాలి. లబ్ధిదారులకు ఇసుక అవసరం ఉన్నట్టు సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్లు కూడా అటెస్టేషన్ చేయాలి.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేరు చెప్పి పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులను అన్నిచోట్ల అడ్డగించే పరిస్థితి లేదని స్వయంగా అధికారులే ఒప్పుకుంటున్నారు.మండల అధికారులు ఆకేరు వాగులో ఇసుక రవాణాపై రెవెన్యూ, మైనింగ్ సిబ్బందిని నియమించాల్సి ఉండగా పట్టింపులేని విధంగా ప్రవర్తించడం విడ్డూరం అని స్థానికులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అంటున్నారు. మూడు నుండి నాలుగు కిలోమీటర్ల దూరం లేని గ్రామాలకు కూడా ఐదు వేల నుండి 5500 వరకు అమ్మడం గమనార్హం.ఇటీవల అదే రోల్లకల్ గ్రామంలో దేవస్థాన నిర్మాణానికి ఒక ట్రిప్పు పోయమంటే కూడా పోయలేని స్థితిలో ఉన్నట్లు గ్రామస్తులు లను ధిక్కరించి గ్రామం మీదుగా రోజు వందల కొద్ది ట్రిప్పులు వెళ్తున్నాయని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.రోల్లకల్, నారాయణపురం ఇసుక రీచులకు సంబంధించి వందల ట్రాక్టర్లు నడుస్తుండగా వాటిపై ఓ సిండికేట్ని సృష్టించి ఒక్కో టాక్టర్ వద్ద నుండి 2000 రూపాయలు వసూలు చేసి పర్వతగిరి, సగెం, రాయపర్తి, నెక్కొండ మండల అధికారులకు ఇస్తున్నామని జెసిబి టాక్టర్ల యజమానులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇదే సిండికేట్కు చెందిన వ్యక్తి గతంలో రాయపర్తి మండలంలోని కొత్తూరు వీఆర్ఏ పై ఇసుక అక్రమంగా వాగులోకి రాగ అతనిపై దాడి చేసి ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయించారు. మండలంలోని అధికార పార్టీ నాయకులు జిల్లా అనుసంధాన నాయకులు నియోజకవర్గ అధికార నేతలు పేర్లు చెప్పుకుంటు ఇసుక దందా మూడు పూవులు ఆరుకాయలుగా నడుస్తుంది.ఈ విషయంలో అధికారులు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని అక్రమ ఇసుక దందాను అరికట్టడమే కాకుండా లబ్ధిదారులకు కిలో మీటరుకు కొంత చొప్పున రవాణా చార్జీలు నిర్ణయిస్తే లబ్ధిదారులకు కొంత ప్రయోజనం ఉంటుందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**రెండు వందల ట్రిప్పుల ఇసుక అక్రమ డంపింగ్..**

పర్వతగిరి మండలంలోని రోల్లకల్ గ్రామపంచాయతీ వెనుకాల అదే గ్రామానికి చెందిన వ్యక్తి రెండు వందల ట్రిప్పుల ఇసుక అక్రమంగా డంపింగ్ చేశారని అధిక ధరకు అమ్మాలని చూస్తున్నారని దానిని వెంటనే సిజ్ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి నామమాత్రపు రుసుముతో ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

**అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

పర్వతగిరి మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఇటీవలే అందింది.ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి అధిక ధరలకు ఇసుక అమ్మితే కేసులు నమోదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి సూచించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పారదర్శకంగా నడుస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి ఒక్క తప్పు జరిగిన గాని సహించేది ఉండదని హెచ్చరించారు.

**ఇసుక అక్రమ నిలువలపై చర్యలు తీసుకుంటాం పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి**

అక్రమ ఇసుక నిలువలు చేస్తే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటాం నాది కాదు నిలువలను గుర్తించి వాటిని సీజ్ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సరఫరా చేస్తాము.

# కర్నూలు-విజయవాడ మధ్య ఇండిగో విమాన సర్వీసులు

న్యూఢిల్లీ,జులై 2(జై భీమ్ న్యూస్):

కర్నూలు- విజయవాడ మధ్య ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు దిల్లీ నుంచి వర్చువల్గా దీన్ని ప్రారంభించారు. వారానికి మూడు రోజులపాటు కర్నూలు- విజయవాడ మధ్య సర్వీసులను ఇండిగో సంస్థ నడపనుంది. త్వరలో ప్రతిరోజూ ఉండేలా చర్యలు తీసుకుంటామని రామ్మోహన్నాయుడు తెలిపారు. కర్నూలు నుంచి మిగిలిన ప్రాంతాలకు కూడా సర్వీసులు నడిపేలా చూస్తామన్నారు. విమాన సర్వీసుల ప్రారంభం సందర్భంగా విమానాశ్రయం వద్ద మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి తదితరులు ప్రయాణికులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కర్నూలు డిప్యూటీ కలెక్టర్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలి

**ఉమ్మడి నల్గొంగ జిల్లాకు ఇంచార్జి మంత్రిగా రావడం చాలా సంతోషంగా ఉంది**
**ఉమ్మడి నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**

నల్గొండ (జై భీమ్ న్యూస్)


ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రిగా బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ,సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు పైన నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల,నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి,రాష్ట్ర రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి గార్లతో కలిసి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని వివిధ శాఖల అధికారులను జిల్లాకు సంబంధించి వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. అంతకు ముందు ఇంచార్జి మంత్రిగా మొదటి సారిగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నార్కట్పల్లి వద్ద కార్యకర్తలు నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. వర్షాకాలం మొదలైన సందర్భంగా రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు అన్ని సహకార సంఘాల ద్వారా ఇతర దుకాణల ద్వారా రైతులందరికీ అందుబాటులో ఉంచాలని,కల్తి విత్తనాలు,ఎరువులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు.అదే విధంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున దానికి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,అందుబాటులో ఉండవలసిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పురోగతినీ,ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసి లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు విషయంలో గాని లబ్ధిదారుల నిర్మాణం విషయంలో గాని ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షించాలని,గత ప్రభుత్వం ధరణి తెచ్చి రైతులను ఏ విధంగా ఇబ్బందులు పెట్టిందో మనందరికీ తెలుసునని, దానికి అనుగుణంగా ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని,కావున భూభారతి సదస్సుల ద్వారా వచ్చినటువంటి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి రైతులతో సమన్వయపర్చి వారికి ఎలాంటి సమస్య లేకుండా చూడాలని,వర్షాకాలం మొదలైన సందర్భంగా విద్యుత్ షాక్ తగలకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,మనుషుల గాని,మూగ జీవులు విద్యుత్ షాక్ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,రైతులకు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.

# ఉద్యమ నేతకు పరిశోధక ఫలితం

**వ్యవసాయ కుటుంబ నేపధ్యం ఉద్యమకారున్ని తయారు చేసింది**
**తల్లిదండ్రుల ఆశయాన్ని నిలబెట్టిన డాక్టర్ జట్టి రాజేందర్**
**జట్టి రాజేందర్కు రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్**
**పోరాటాలకు మారుపేరుగా నిలుస్తున్న డాక్టర్ రాజేందర్**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:

ఆధునిక ఉద్యమ పోరాటాల్లో అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తున్న విద్యార్థి ఉద్యమ నేతగా డాక్టర్ జట్టి రాజేందర్ ఉజ్వల భవిష్యత్తుతో ముందుకు సాగుతున్నాడు.ఇంటర్ విద్య ప్రారంభం నుండి ఉద్యమాలపై పట్టు పెంచుకొని తన ఉద్యమ స్ఫూర్తిని సమాజానికి చాటుతున్నాడు.ఎల్బీ కళాశాలలో జూనియర్ విద్య డిగ్రీ విద్యను పూర్తి చేసి కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీ పరిశోధనలు పూర్తిచేసి డాక్టరేట్ సాధించాడు.ఇంచుమించు 20 ఏళ్లుగా ఉద్యమాలకు అతీతుడుగా నిలుస్తున్న జట్టి రాజేందర్ భారతీయ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగానికి రెండుసార్లు కాకతీయ విశ్వవిద్యాలయ ఇన్చార్జిగా నియమితులయ్యాడు.విద్యార్థుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఇటు అధికారులతో నాయకులతో సమస్యల పరిష్కారం మార్గాల కోసం తీవ్రంగా పోరాటాలు చేస్తున్న జట్టి రాజేందర్ ఇటు పోరాటాలతో పాటు ఉన్నత విద్య డాక్టర్ అందుకోవడం గొప్ప విశేషం.తల్లిదండ్రులతో పాటు ఎక్కడ నామూషిగా ఫీల్ కాకుండా వ్యవసాయ పనులు చేసుకుంటూ గ్రామస్థాయి నుండి డాక్టరేట్ సాధించి తన ప్రతిభను మండల కేంద్రానికి అంకితం చేశాడు.పోరాటాలకు మారుపేరుగా నిలుస్తున్న జట్టి రాజేందర్ అన్ని విద్యార్థి సంఘాలతో పాటు జర్నలిస్టులకు మంచి ఆప్తుడుగా అత్యంత సన్నిహితుడిగా కొనసాగుతున్నాడు.ప్రస్తుతం కేయూ బిఆర్ఎస్వి విభాగానికి ఇన్చార్జిగా పనిచేస్తున్న జట్టి రాజేందర్ మరెన్నో అద్భుతాలు సాధించాలని మనస్ఫూర్తిగా అభినందనలు పొందుతున్నాడు.ప్రస్తుతం విద్యార్థి ఉద్యమ నేతగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తుండగా కాకతీయ విశ్వవిద్యాలయాన్ని కేంద్ర బిందువుగా చేసుకొని తన చేస్తున్న ఉద్యమ పోరాటాలకు గాను ప్రస్తుత ప్రభుత్వ కాలంలో ఏ కార్యక్రమం జరిగిన పోలీస్ అధికారులు ముందస్తుగా అరెస్టు చేస్తున్నది మనోన్నె (డాక్టర్ జట్టి రాజేందర్)ప్రధానంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాకతీయ యూనివర్సిటీ నుండి కీలక భూమిక పోషించిన జట్టి రాజేందర్ కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. దూర విద్యా కేంద్రం మాజీ సంచాలకులు ఆచార్య చింతకాయల దినేష్ కుమార్ పర్యవేక్షణలో "పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్ ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టు పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్ ఇన్ తెలంగాణ స్టేట్ "అనే అంశంపై ఆయన సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఆయనకు పీహెచ్డీ అందించినట్టు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామానికి చెందిన జట్టి చంద్రకళ – చేరాలు ల పెద్ద కుమారుడు డాక్టర్ జట్టి రాజేందర్ ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి గా కొనసాగుతున్నారు. మలిదశ ఉద్యమం నుండి అనేక విద్యార్థి సమస్యలపై పోరాటం చేసి పలుమార్లు అరెస్ట్ అయ్యారు. పీహెచ్డీ సాధించిన సందర్భంగా జట్టీ రాజేందర్ ను యూనివర్సిటీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, భారత రాష్ట్ర సమితి నాయకత్వం అభినందించింది.


OFFICE OF THE CONTROLLER OF EXAMINATIONS
KAKATIYA UNIVERSITY
WARANGAL - 506 009 (TELANGANA)
(Accredited with A+ Grade by NAAC)

No. 57/Ph.D./E1/KU/2025 Date: 28-06-2025

PRESS NOTE

Mr/Ms. Jatti Rajendar, Research Scholar in Political Science, Kakatiya University, Warangal, who has presented the thesis entitled "POLITICAL EMPOWERMENT OF TRIBAL WOMEN: A STUDY WITH REFERENCE TO PANCHAYAT RAJ INSTITUTIONS IN TELANGANA STATE" has been declared qualified for the Degree of Doctor of Philosophy (Ph.D) in Political Science of Kakatiya University.

"By Order"
CONTROLLER OF EXAMINATIONS

Copy forwarded for information to:
1. The Registrar, Kakatiya University, Warangal.
2. The Secretary, University Grants Commission, New Delhi-110 002.
3. The Editor, University News, A.I.U., 16 Kotla Marg, New Delhi-110 002.
4. The Dean, Faculty of Social Sciences, KU, Warangal.
5. The Coordinating Officer, U.G.C. Unit, Kakatiya University, Warangal.
6. The Principal, University College, K.U.Wgl.
7. The Chairperson, Board of Studies in Political Science, K.U., Wgl.
8. The Head, Department of Political Science, KU, Wgl.
9. The EXAMINER.
10. Prof. Ch. Dinesh Kumar(Retd.,) (Supervisor), Department of Political Science, KU,Wgl.
11. The Nodal Officer, Kakatiya University, Warangal.
12. The Member-in-Charge, University Library, Kakatiya University, Warangal.
13. The Deputy Registrar (Admn.), Kakatiya University, Warangal.
14. The Public Relations Officer, Kakatiya University, Warangal.
15. The Secretary to Vice-Chancellor, Kakatiya University, Warangal.
16. The Documentation Section (E5), Examination Branch, KU, Warangal.
17. The Person concerned (Jatti Rajendar S/D/o. Cheralu).
(4534)
***

# సంపాదకీయం

## జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గాణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మెాఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జిఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

## ఫిలిప్పీన్స్‌లో కామారెడ్డి జిల్లా వైద్య విద్యార్థి మృతి

**గుండెపోటుతో కుప్పకూలినట్లు స్నేహితుల వెల్లడి**

**కామారెడ్డి,జులై 2(జై భీమ్ న్యూస్):**

ఫిలిప్పీన్స్‌లో కామారెడ్డి జిల్లాకు చెందిన వైద్య విద్యార్థి వడ్ల యోగి (23) మృతిచెందాడు. గుండెపోటుతో చనిపోయినట్లు అతడి బంధువులు తెలిపారు. పుట్టినరోజు నాడే మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. వివరాల్లోకి వెళితే.. డోంగ్లీ మండలం కుల్లెం గ్రామానికి చెందిన యోగి.. మూడేళ్ల క్రితం ఎంబీబీఎస్ కోసం ఫిలిప్పీన్స్ వెళ్లాడు. కళాశాలకు సెలవులు ఇవ్వడంతో 3 నెలల క్రితం స్వగ్రామానికి వచ్చి 15 రోజుల కిందటే తిరిగి అక్కడికి చేరుకున్నాడు. బుధవారం యోగి పుట్టినరోజు కావడంతో ఉదయం 8 గంటలకు అతడి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఛాతీలో నొప్పి వస్తుందని యోగి తన తండ్రికి ఫోన్ చేసి చెప్పగా.. ఆస్పత్రికి వెళ్లాలని ఆయన సూచించారు. స్నేహితుల సాయంతో ఆస్పత్రికి వెళ్తుండగా మెట్లు దిగే క్రమంలో యోగి కుప్పకూలిపోయాడు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధరించారు. ఈ విషయాన్ని కుటుంబసభ్యులకు అతడి స్నేహితులు తెలిపారు. కుమారుడి మరణవార్త విని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. తమ కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

# టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించం

**తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు**

**సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా**

**న్యూఢిల్లీ,జులై2(జై భీమ్ న్యూస్):**



టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ పక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా- ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే పక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

## డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

**వ్యవసాయానుబంధ రంగాలకు దక్కని ఊరట**

**నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు**

**న్యూఢిల్లీ,జులై2(జై భీమ్ న్యూస్):**

దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.

## పుష్ప తరహాలో గంధం చెక్కల తరలింపు

**హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్):**

శ్రీ గంధం చెక్కలను అక్రమ రవాణా చేస్తున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటి, చేవెళ్ల పోలీసులు అరెస్ట్ చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని బస్తేపూర్‌లో సోదాలు నిర్వహించిన పోలీసులు వెయ్యి కిలోల శ్రీగంధం చెక్కలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. చెక్కలను తరలిస్తున్న డిసిఎంను సీజ్ చేశారు. మహారాష్ట్ర నుంచి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాగర్‌గూడలోని ఓ పర్‌ఫ్యూమ్ ఫ్యాక్టరీకి ఈ చెక్కలను తరలిస్తున్నారు. 'పుష్ప' సినిమా తరహాలో డిసిఎంలో చెక్కలను దాచారు. వీటి విలువ రూ.30 లక్షలు ఉంటుందని చేవెళ్ల ఎసిపి కిషన్ తెలిపారు. డిసిఎం డ్రైవర్ అబ్దుల్ అజీజ్, సూపర్‌వైజర్ సోహెబ్, రైతు విజయ్ హనుమంతును పోలీసులు అరెస్ట్ చేశారు. ఫ్యాక్టరీ యజమాని అబ్దుల్ కుర్ని, మేనేజర్ సిద్ధిఖ్ పరారీలో ఉన్నారు.

## బీహార్‌లో బూత్‌స్థాయి ఏజెంట్ల పెంపు

**ఆందోళనలు రాకుండా ముందే చర్యలు**

**నివాసం ఉన్న చోటే ఓటు ఉండాలని ఆదేశాం**


**న్యూఢిల్లీ,జులై2(జై భీమ్ న్యూస్):**

బీహార్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కోసం బూత్ స్థాయి ఏజెంట్ల (బిఎల్ఎ)ను పెంచాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. తర్వాత ఆందోళనలు లేవనెత్తకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం సజావుగా కొనసాగుతోందని, జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను పాటిస్తోందని ఇసి పేర్కొంది. ఎస్ఐఆర్ పక్రియ గురించి రాజకీయ పార్టీలతో బుధవారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. భారీ కసరత్తులో సుమారు లక్షమంది శిక్షణ పొందిన బూత్ లెవల్ అధికారులు, 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 38 జిల్లా, ఎన్నికల అధికారులు, 9 డివిజన్‌ల కమిషనర్లు,బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి సమన్వయంతో లక్షమంది వాలంటీర్లు పాల్గంటారు. ఇసిఐ ద్వారా నమోదు చేసిన గుర్తింపుపొందిన జాతీయ, రాష్ట్రీయ రాజకీయ పార్టీలు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో 1.5లక్షలకు పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకున్నప్పటికీ, పార్టీలు అదనపు బిఎల్‌ఎలను నియమించడానికి సమయం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత ఫిర్యాదు చేయడం కన్నా ముందుగానే ఎక్కువ మంది బిఎల్‌ఎలను నియమించాలని ఇసి వర్గాలు తెలిపాయి. ఇదిలావుంటే ప్రజలు తాము ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. తమకు సొంత ఇల్లు వేరే చోట ఉందని అక్కడ ఓటరుగా నమోదు చేసుకోకూడదన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా ముమ్మర తనిఖీ చేస్తున్ననేపథ్యంలో ఆయన ఈమేరకు తెలిపారు. నివాసం ఉంటున్న చోటే ఓటు ఉండాలన్న నిబంధన పాటించాలని అన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రజలు తాము ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడ మాత్రమే ఓటుహక్కు పొందాలని తనను కలిసిన బూత్ స్థాయి అధికారులకు సీఈసీ వివరించారు. ఢిల్లీలో నివాసం ఉంటూ పట్నాలో ఇల్లు ఉందని అక్కడ ఓటుహక్కు పొందలేరని పేర్కొన్నారు. ప్రజలు తాము వలస వెళ్లిన చోట ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, కాని పాత నియోజకవర్గంలో ఓటరు కార్డును ఉంచుకోవడం శిక్షార్హమైన నేరమని ఈసీ అధికారులు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం: మనోహర్

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు....రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామంలో పర్యటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన వరంగల్ అధ్యక్షుడు నరేష్,బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రఘువంశీగౌడ్,యూత్ ఉపఅధ్యక్షుడు కాటబోయిన చందు,యూత్ నాయకులు గోపతి శేఖర్, అజయ్ సోషల్ మీడియా ఇన్చార్జులు కేటీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎస్‌యు ఆధ్వర్యంలో చేపట్టిన డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కాలేజీల బంద్ విజయవంతం

**తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని పిడిఎస్యు డిమాండ్ పిడిఎస్‌యూ రాష్ట్ర కమిటీ డిగ్రీ, పీజీ**




**హనుమకొండ, (జై భీమ్ న్యూస్)**

ఇంజనీరింగ్,ప్రొఫెషనల్ 72 గంటల బంద్ పిలుపులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ నాయకులు కాకతీయ యూనివర్సిటీ నుండి బైక్ ర్యాలీ చేపట్ట పింగిలి డిగ్రీ కాలేజ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మాస్టర్ జి న్యూసెన్స్ వాగ్దేవి మీదిగా కేడీసీ డిగ్రీ కాలేజీ వద్దకు చేరుకున్న బైక్ ర్యాలీని ముగించుకొని కేడీసీ కాలేజ్ విద్యార్థులతో కేడిఎస్ కాలేజీ నుండి అశోక జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టి అశోక జంక్షన్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీలలో డొనేషన్ పేరిట ప్రైవేట్ కళాశాలలు పేద విద్యార్థుల నుండి ఎక్కువ మొత్తము ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు రక్తం తాగుతున్నారని తక్షణమే డొనేషన్ పేరు మీద జరుగుతున్న దోపిడీని అరికట్టాలని వర్షపుతాను డిమాండ్ చేశారు.అంతేగాక రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ఈ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయడం లేదని పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం ఈ ప్రభుత్వాలకు తగదని పేద విద్యార్థులు పైతరగతిలకు వెళ్లడానికి కాలేజీలకి సర్టిఫికెట్ కోసం వెళితే ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజు కట్టమని పీడిస్తున్నారు ఇందువలన ఫీజు కట్టలేని పేద విద్యార్థులు తక్కువ స్థాయి చదువులకే పరిమితమై విద్యకు దూరమైతున్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్నదని తన వైఖరిని మార్చుకొని తక్షణమే పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది .లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పి డి ఎస్ యూ అలుపెరగని ఉద్యమాలకు పందుకుంటుందని ఏ విద్యార్థులైతే బి ఆర్ ఎస్ ను గద్దదింపారు ఆ విద్యార్థులే మీ పతనానికి పూనుకుంటారని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా వర్గ సభ్యులు ప్రకాష్ రాజేష్ అనిల్ వివిధ కాలేజీల పి డి ఎస్ యూ నాయకులు పాల్గొన్నారు.

# పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనం పట్టివేత



**ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్**

అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని ఏటూరునాగారం పోలిసులు పట్టుకున్నారు. బుదవారం రోజున ఏటూరునాగారం చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా. కూరగాయాల ట్రెలతో వస్తున్న డీసీఎం వాహనం WV3:XQ 1227 అనుమానస్పదంగా కనిపించచడంతో అట్టి వాహనాన్ని అపి తనికీ చేయగా అందులో అక్రమంగా 28 పశువులను తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. వెంటనే పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి అట్టి డీసీఎం వాహనాన్ని మరియు నిందితులను ఏటూరునాగారం పోలిస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఏటూరు నాగారం ఎస్సై రాజకుమార్ ప్రకటనలో తెలుపడం జరిగింది.

# పోగొట్టుకున్న ల్యాప్టాప్‌ని అప్పగించిన సుబేదారి పోలీసులు



**సుబేదారి, జై భీమ్ న్యూస్**

కటింగ్ షాప్‌లో పోగొట్టుకున్న ల్యాప్టాప్ బ్యాగ్‌ని సుబేదారి పోలీసులు తిరిగి అప్పగించారు. మాచర్ల శ్రీనివాస్ అనే బ్యాంకు ఉద్యోగి హంటర్ రోడ్డులోని ఒక సెలూన్ షాపులో బ్యాగు పెట్టి కటింగ్ చేయించుకుంటుండగా ఆ బ్యాగ్ మిస్సయింది ఈ విషయాన్ని సుబేదారి సిఐ రంజిత్ కుమార్ కి సమాచారం అందించగా సీఐ సూచన మేరకు హెడ్ కానిస్టేబుల్ సకు రావ్ కానిస్టేబుల్ ప్రమోద్ విచారణ చేయగా వేరే వ్యక్తి తన బ్యాగ్ అనుకొని అట్టి బ్యాగు తీసుకెళ్లాడని గుర్తించారు ఆ వ్యక్తి సహకారంతో మిస్సయిన ల్యాప్టాప్ బ్యాగుని బ్యాంకు ఉద్యోగికి సీఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది.

# జాతీయ రహదారిపై భారీ చెట్లను తొలగించిన పోలీసులు



**తాడ్వాయి, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తాడ్వాయి ఏటూరు నాగారం మార్గమధ్యలో జాతీయ రహదారిపై భారీ వృక్షాలు పడిపోయాయి మంగళవారం రాత్రి రోడ్లపై చెట్లు పడ్డాయన్నా సమాచారం తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి వెంటనే అప్రమత్తమై తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఇర్ప నాగేష్ సహకారంతో చెట్లను తొలగించి రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చేయడం జరిగింది.



# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, జై భీమ్ న్యూస్**

భూపాలపల్లి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. మండలంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి .సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్ , టేకుమట్ల ఎస్సై .సుధాకర్, సీసీ ఫసియుద్దిన్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితునికి అప్పగించిన పస్రా ఎస్ఐ కమలాకర్

**పస్రా, జై భీమ్ న్యూస్**

అధునాతన టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్ ని పస్రా ఎస్సై కమలాకర్ బాధితునికి అందజేయడం జరిగింది వివరాల్లోకెళ్తే గోవిందారావుపేట మండలం ఎల్బీనగర్ గ్రామానికి చెందిన బొగ్గుల రవి అను వ్యక్తి గత మూడు నెలల క్రిందట ఎల్బీనగర్ నుండి పస్ర వస్తుండగా గోవిందరావుపేట సమీపంలో తన ఫోన్ పోగొట్టుకోగా వెంటనే వస్త్ర పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేయగా పస్రా ఎస్సై కమలాకర్ వెంటనే స్పందించి సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ ఆపరేటర్ యాప్ ద్వారా కనిపెట్టి బాధితునికి ఫోన్ ని అందజేయడం జరిగింది




# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

**ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**




**భద్రాద్రి, (జై భీమ్ న్యూస్)**

పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని ఈస్ట్ జోన్ డీసీపీ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను బుధవారం ఈస్ట్ జోన్ డీసీపీ ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్,ఖమ్మం పోలీస్ కమీషనరేట్,మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్,బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ఫోటోగ్రఫీ వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయి.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్, తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలలతో చాకిరీ చేయిస్తే కఠిన చర్యలు తప్పవు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ

**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లాలో బాలలతో చాకిరీ చేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ హెచ్చరించారు. మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆపరేషన్ ముస్కాన్-11వ విడత ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. బాలల పరిరక్షణ కోసం పోలీస్ అధికారులు చాకిరీ నుంచి విముక్తి కలిగించిన బాలలకు పునరావాసం కల్పించడంతో పాటు, తిరిగి వారిని పాఠశాల్లో చేర్పించాలని సూచించారు. పిల్లలు పనిచేస్తూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



# ప్రభుత్వ పాఠశాల అలాగే ఉండి అభివృద్ధి చెందనివ్వండి

**అది పొరుగు ప్రాంతానికి సమానమైన పాఠశాలగా మారనివ్వండి - మహేష్ గోరనాల్కర్**






**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాల అలాగే ఉండి అభివృద్ధి చెందనివ్వండి - అది పొరుగు ప్రాంతానికి సమానమైన పాఠశాలగా మారనివ్వండి అని మహేష్ గోరనాల్కర్ అన్నారు. కర్ణాటక రాష్ట్ర పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీల సమన్వయ వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం యొక్క తీర్మానాలు కర్ణాటక రాష్ట్ర పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీల సమన్వయ వేదిక యొక్క రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం రోజు బెంగళూరులో అభివృద్ధి విద్యా నిపుణుడు నిరంజనరాధ్య వి.పి. అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని వివిధ విద్యా జిల్లాల నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల సాధికారత, విద్యా హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం మరియు పాఠశాల స్థాయిలో పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీలను బలోపేతం చేయడం వంటి అనేక అంశాలను సమావేశంలో వివరంగా చర్చించారు. విస్తృత చర్చల తర్వాత, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా మరియు అన్ని పిల్లలకు నాణ్యమైన విద్యను నిర్ధారించడం ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 1. విద్యా హక్కు చట్టం, 2009 యొక్క పూర్తి మరియు ప్రభావవంతమైన అమలు కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి. ఈ కార్యాచరణ ప్రణాళిక అమలుకు ప్రభుత్వం అవసరమైన నిధులను అందించాలి. 2. ప్రీ-ప్రైమరీ నుండి ఇంగ్లీష్ మీడియం అమలును వదిలివేయాలి మరియు విద్యా హక్కు చట్టం ప్రకారం కనీసం 8వ తరగతి వరకు మాతృభాషా అభ్యాసాన్ని అమలు చేయాలి. 3. త్రిభాషా సూత్రానికి బదులుగా రాష్ట్రంలో ద్విభాషా సూత్రాన్ని అమలు చేయాలి. 4. రాష్ట్ర స్థాయిలో ఇంగ్లీషును ఒక భాషగా బోధించడానికి నైపుణ్యం కలిగిన ఇంగ్లీష్ భాషా ఉపాధ్యాయులను నియమించాలి. భాష యొక్క ప్రభావవంతమైన బోధన కోసం అవసరమైన వనరులు మరియు శిక్షణ అందించాలి. 5. కన్నడను పరిపాలనా భాషగా మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు రిజర్వ్ చేయాలి. 6. అన్ని ప్రొఫెషనల్ కోర్సులలో కనీసం 25 శాతం సీట్లను ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలలో చదివిన విద్యార్థులకు రిజర్వ్ చేయాలి. 7. ఉపాధ్యాయుల నియామకం వారి నియామక సమయంలో ఎంపిక చేయబడిన తాలూకాలకే పరిమితం చేయాలి మరియు వారు సంబంధిత తాలూకా కేంద్రాలలో నివసించడం తప్పనిసరి చేయాలి. 8. ఉపాధ్యాయ శిక్షణలో తల్లిదండ్రులు/ఎస్డిఎంసి/సంఘం యొక్క హక్కులు మరియు సమాజంతో సంబంధాన్ని పెంపొందించుకోవడం పాఠశాల/ఉపాధ్యాయుడి విధిని చేర్చాలి. 9. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలి. 10. ప్రభుత్వ పాఠశాలలపై సాధారణ ప్రజలలో విశ్వాసం కలిగించడానికి మరియు ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి, అన్ని ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజా ప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుకునేలా తగిన చట్టాన్ని రూపొందించాలి. 11. ఒక కిలోమీటరు వ్యాసార్థంలో ఉన్న అన్ని పాఠశాలల పాఠశాల మ్యాపింగ్ నిర్వహించాలి. దీని ప్రకారం, ఇప్పటికే ప్రభుత్వ/ప్రభుత్వ సహాయం పొందిన జూనియర్, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల ఉంటే, ఎంత ఒత్తిడి ఉన్నా, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు అనుమతి ఇవ్వకూడదు. బదులుగా, ప్రభుత్వ/ప్రభుత్వ సహాయం పొందిన పాఠశాలలను పొరుగు పాఠశాలలుగా అభివృద్ధి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. పాఠశాలలు అవసరమైతే ప్రభుత్వం కొత్త పాఠశాలలను తెరవాలి. 12. ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేసే అన్ని సర్క్యులర్లు మరియు ఇతర సమాచారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్డిఎంసి అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులతో వాట్సప్ లో పంచుకోవాలి. 13. పాఠశాల పొదుపు ఖాతాలోని డబ్బుపై బ్యాంకు నుండి వచ్చే వడ్డీని సంబంధిత పాఠశాలల పనికి ఉపయోగించుకోవడానికి అనుమతించాలి. ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వడ్డీ డబ్బును ఉపసంహరించుకోకూడదు. 14. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులను (తండ్రులు మరియు తల్లులు ఇద్దరూ) కలుపుకుని ఒక వాట్సప్ సమూహాన్ని ఏర్పాటు చేసి, పిల్లల అభ్యాసం, పాఠశాల నిర్వహణ, పాఠశాల గ్రాంట్లు మరియు ప్రభుత్వం నుండి వచ్చే నాణ్యతా మెరుగుదలకు సంబంధించిన అన్ని సమాచారాన్ని ఈ సమూహంలో పంచుకోవాలని వారిని ఆదేశించాలి. 15. యుడిఐఎస్/ఎస్ఎటి ల ద్వారా సేకరించిన పాఠశాల వనరులు/మౌలిక సదుపాయాలు/విద్యార్థులు/ఉపాధ్యాయులు మొదలైన వాటిపై సమాచారం ఇప్పటికే ప్రధానోపాధ్యాయులకు అందుబాటులో ఉంది, తద్వారా ఈ సమాచారం అంతా ఎస్డిఎంసి సభ్యులు, తల్లిదండ్రులు మరియు ప్రజలకు అందుబాటులో ఉంటుంది, ఒక యాప్‌ను అభివృద్ధి చేసి అన్ని ఎస్డిఎంసి సభ్యులు మరియు సంరక్షకులకు అందించాలి అని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ గోరనాల్కర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కర్ణాటక రాష్ట్ర పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షణ ఫోరం బీదర్, సంతోష పడసాలే జిల్లా అధ్యక్షుడు కర్ణాటక రాష్ట్ర పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీల సమన్వయ ఫోరం బీదర్ పాల్గొన్నారు.

## శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన జాగృతి రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్..




**వరంగల్, (జై భీమ్ న్యూస్)**

ఇటీవల కాలంలో గురుకులాల్లో విద్యార్థుల మరణాలు,ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు వందకు పైచిలుక విద్యార్థులు వివిధ కారణాలతో గురుకులాల్లో మరణించారు.గురుకులాల్లో కనీస వసతులు లేకపోవడం అలాగే ప్రిన్సిపాల్,వార్డెన్,స్టాఫ్ ఇతర సిబ్బంది మొత్తం కూడా వేధించడంతో ఏ దిక్కుతోచనటువంటి స్థితిలో తల్లిదండ్రులకు ఇటు మిత్రులకు చెప్పుకోలేనటువంటి పరిస్థితుల్లో ఆడపిల్లలు అయోమయానికి గురై ఆత్మహత్యే శరణ్యం గా భావించి ఆత్మహత్యను ఆశ్రయిస్తున్నట్టువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపరించింది.ముఖ్యంగా ఈ యొక్క గురుకులాలకు సంబంధించి..గురుకుల సెక్రటరీగా ఉన్నటువంటి అలుగు వర్షిని ఎవరైతే ఉన్నారో వారి యొక్క వ్యాఖ్యలు ఏవైతే ఉన్నాయో పిల్లలు బాత్రూంలు కడిగిన గాని..గడ్డి పీకినాగాని ఇతర పనుల చేసినా గాని దీంట్లో తప్పేం లేదని స్వయంగా సెక్రెటరీ గారు ప్రకటించడం చూస్తుంటే వారి వైఖరిని అర్థం చేసుకోవచ్చు..ఇక్కడ ఉన్నటువంటి సిబ్బంది ,స్టాపు అంతా కూడా విద్యార్థులపై అరాచకాలతో వాళ్ళని తీవ్రమైనటువంటి మానసిక వేదనకు గురి చేయడంతోనే శ్రీవాణి అనేటటువంటి అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది... కావున తెలంగాణ జాగృతి పక్షాన కల్వకుంట్ల కవిత ఆదేశాల ప్రకారం రాష్ట్ర నాయకులు అయినటువంటి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఈ యొక్క శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించి తెలంగాణ జాగృతి పక్షాన వారికి అండగా ఉంటామన్నారు.అతి త్వరలో కవిత స్వయంగా వచ్చేసి కుటుంబాన్ని పరామర్శించడం జరుగుతుందని,ఈ యొక్క శ్రీవాణి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయంగా 20 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించేసి,బాధ్యుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని వాళ్ళను విధుల నుండి తొలగించవలసిందిగా తెలంగాణ జాగృతి పక్షాన తెలంగాణ జాగృతి సంబంధించిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అందరు కూడా డిమాండ్ చేయడం జరిగింది....ఈ కార్యక్రమంలో యారబాలకృష్ణ..జున్న రాజు యాదవ్..మునుకుంట్ల చంద్రశేఖర్.. కుసుమరాజు,జన్ను సంతోష్,దద్దు రమేష్,బొచ్చు బాబురావు,బండి రమేష్ గౌడ్,ఏకు హరి, బొట్ల నరేష్, ఏకు కృష్ణ, బొట్ల రేవంత్, ఏకు రవికుమార్, రఘుపతి, కృష్ణవేణి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకముగా వ్యవహారించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హనుమకొండ, (జై భీమ్ న్యూస్)**

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్.ఐ మహేందర్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే%ా% ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది” అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ వున్నారు.

## అభిలాష్ జ్ఞాపకాలు కలకాలం పదిలం



**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**


ప్రమాదవశాత్తు మృతి చెందిన తమ కొడుకును పదేపదే గుర్తు చేసుకుంటూ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. నేటికి ఏడాది పూర్తి కావడంతో యువకుని తల్లిదండ్రులు తమ కొడుకు జ్ఞాపకాలు పదిలంగా ఉండాలని నిత్యం తమ ముందు ఉండాలని భావించి ఓ నిర్ణయం తీసుకున్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామంలో ఘటన చోటుచేసుకుంది చనిపోయిన తన కొడుకు నిలువెత్తు విగ్రహాన్ని తయారు చేయించి ఓ తల్లిదండ్రులు పొలంలో ఏర్పాటు చేశారు ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల తిరుపతి కొడుకు అభిలాష్ గత ఎడాది ప్రమాదవశాత్తు మరణించారు. చేతికొచ్చిన కొడుకు చనిపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకునేందుకు విగ్రహాన్ని చేయించి తన పొలంలో వేదమంత్రాల మధ్య ఆవిష్కరించారు. తల్లిదండ్రులకు పిల్లలు తప్ప మరో ప్రపంచం ఉండదు వారికి ప్రతిక్షణం ప్రేమాభిమానాలు పంచి ఇస్తారు బిడ్డ ఎదుగుదలను చూసి పరవశిస్తారు వృద్ధాప్యంలో తమను కంటికి రెప్పలా చూస్తారని భావిస్తారు కానీ కొందరి జీవితాలను ఆశయాలను కొన్ని అనుకోని ఘటనలు తలకిందులు చేస్తాయి తీవ్రమైన మానసికక్షోభను గురిచేస్తాయి అంటూ వచ్చిన వారు ప్రతి ఒక్కరు కన్నీరు పెడుతూ తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమం లో తిరుపతి మిత్రులు శీర గణేష్, సింగణబోయిన పరశురాములు, సాంబారి రాజు, గోనె. రాజు, పెండ్లీ. రమణయ్య, కాసోజు. విజయ్, పాక. కోటేశ్వర్,గడ్డం రమేష్,. అజీమ్, పొన్నం సంతోష్ తదితరులు పరామర్శించారు.

## నకిలీల విక్రతపై పీడీ యాక్ట్

**ఉత్తర్వులు జారీ చేసిన సిపి సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, జై భీమ్ క్రైమ్ న్యూస్**

నకిలీ విత్తనాలు పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన శాంపేటకు చెందిన నూక రాజేష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టేవాడ ఇన్స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలిసి ముఠాగా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుంచి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు పురుగుల మందులను రైతులకు విక్రయిస్తూ మట్టేవాడ పోలీసులకు గత ఏప్రిల్ ఏడవ తేదీన పట్టుబడడంతో అరెస్టు చేశారు. ముఠా నుంచి పోలీసులు సుమారు 49 లక్షల 52 వేల విలువగల నకిలీ విత్తనాలను పురుగుల మందులను స్వాధీనం చేసుకున్నారు నిందితుడు మరో మారు ఈ నెల 26వ తేదీన నకిలీ పురుగు మందులు విక్రయిస్తుండడంతో మట్టేవాడ పోలీసులు మరో మారు అరెస్టు చేసి అతడి నుంచి రూపాయలు 11 విలువగల నకిలీ పురుగుల మందుల స్వాధీనం చేసుకున్నారు కాగా నిందితుడు గతంలో వరుస చైన్ స్నాచింగ్ పాల్పడుతూ క్రమంలో మట్టేవాడ సుబేదారి అనుమకొండ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు కేసులు నమోదు అరెస్ట్ అయ్యాడని సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అని నకిలీ విత్తనాల విక్రయానికి పాల్పడినట్లు సిపి వెల్లడించారు. రైతులను మోసం చేస్తున్న కిలి విత్తనాలు పురుగుమందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఇదే క్రమంలో నేడు రెండో పీడీ యాక్ట్ నమోదు చేశారని అలాగే ఎవరైనా విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిపి తెలిపారు.




## ఫిష్ వెంకటేశ్ ఆరోగ్యం విషమం

**వైద్యానికి ఆదుకోవాలని కూతురు వినతి**

**హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్):**

తన తండ్రి ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ ఫిష్ వెంకట్ కుమార్తె స్రవంతి కోరుతున్నారు. నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడం తో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు వెంకట్. ప్రస్తుతం బోడుప్పల్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. రెండు కిడ్నీలు మార్పిడి చేయాలని, ఆరోగ్యం క్షీణిస్తోందని వైద్యులు చెప్పినట్లు స్రవంతి తెలిపారు. వైద్య సేవలు పొందలేని దీన స్థితిలో ఉన్నామని, దాతలు ఎవరైనా సాయం చేయాలని ఆమె కోరుతున్నారు. 'ఆది', 'దిల్', 'అత్తారింటికి దారేది', 'డీజే టిల్లు' వంటి పలు హిట్ సినిమాల్లో వెంకట్ నటించిన విషయం తెలిసిందే.

# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం





**హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి**
**కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు**
**బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం**
**నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్**

**హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## పహల్గామ్ దాడిని ఖండించిన క్వాడ్ గ్రూప్

**న్యూఢిల్లీ,జులై 2(జై భీమ్ న్యూస్):**

భారతదేశానికి అతిపెద్ద దౌత్య విజయం దక్కింది. క్వాడ్ గ్రూప్ (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండించింది. 26 మంది అమాయకుల ప్రాణాలు తీసిన వారిపై చర్యలు తీసుకోవాలని క్వాడ్ గ్రూప్ విదేశాంగ మంత్రులు కోరారు. ఉగ్రదాడి నేరస్తులు, నిర్వాహకులు, ్ర÷నాన్షియర్లపై చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాషింగ్టన్‌లో జరిగిన సంయుక్త ప్రకటనలో.. సరిహద్దు ఉగ్రవాదంతో సహా అన్ని రకాల ఉగ్రవాదం, హింసాత్మక తీవ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ దారుణమైన చర్యకు పాల్పడిన వారిని, నిర్వాహకులను, ఆర్థిక సహాయం చేసిన వారిని ఎటువంటి ఆలస్యం లేకుండా న్యాయం ముందు నిలబెట్టాలి. అంతర్జాతీయ చట్టం, సంబంధిత జఔ÷ూఅఖీల ప్రకారం వారి బాధ్యతలకు అనుగుణంగా, ఈ విషయంలో అన్ని సంబంధిత అధికారులతో చురుకుగా సహకరించాలని అన్ని జఔ సభ్య దేశాలను కోరుతున్నాము' అని ప్రకటన పేర్కొంది.ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో పాటు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, జపాన్ విదేశాంగ మంత్రి తకేషి ఇవాయా, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ పాల్గొన్నారు. ప్రపంచ సమస్యలు, ఉగ్రవాద నిరోధక సహకారంపై నాలుగు దేశాల విదేశాంగ మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఉగ్రవాదంపై ప్రపంచం 'జీరో టాలరెన్స్'తో ఉండాలని, బాధితులను, నేరస్తులను ఎప్పుడూ సమానం చూడొద్దని, ఉగ్రవాదం నుంచి తమ పౌరుల్ని రక్షించుకునే బాధ్యత భారత్‌కు ఉందని జైశంకర్ అన్నారు.

## ఫార్ములా ఈ..కార్ రేస్ కేసు

**అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు**



**హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్):**

ఫార్ములా ఈ..కార్ రేస్ కేసులో ఐఎఎస్ అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం 11.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఎసిబి నోటిసుల్లో పేర్కొంది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ పోటీలు నిర్వహించిన విషయం తెలిసింది. ఈ ఫార్ములా కార్ రేస్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపు జరిగిందన్న అభియోగాలపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఎ1, ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఎ2, హెచ్‌ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డిని ఎ3 నిందితులుగా చేర్చారు. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఐఎఎస్ అరవింద్ కుమార్, బిఎల్‌ఎన్ రెడ్డిలను ఇప్పటికే ఎసిబి అధికారులు విచారించారు. కెటిఆర్‌ను ఇటీవల విచారించిన అధికారులు ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఐఎఎస్ అరవింద్ కుమార్‌ను విచారించేందుకు నోటిసులు ఇచ్చినట్లు సమాచారం.

## సిగాచి పేలుడు ఘటనపై నిపుణుల కమిటీ

**నెలరోజుల్లో నివేదిక అందించాలని ఆదేశం**

**హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్):**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పేలుడు ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. సీఎస్‌ఐఆర్ శాస్త్రవేత్త బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఈ కమిటీలో సభ్యులుగా చీఫ్ సైంటిస్ట్ టి. ప్రతాప్‌కుమార్, విశ్రాంత శాస్త్రవేత్త సూర్యనారాయణ, పుణెకి చెందిన భద్రతాధికారి సంతోష్ ఘుగే ఉన్నారు. పాశమైలారం ప్రమాదానికి గల కారణాలతో పాటు కర్మాగారాల భద్రతా నియమావళి పాటించారా? లేదా? అనే అంశాలను కమిటీ తెలుసుకోనుంది. ఈ ఘటనపై నెలరోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. భవిష్యత్తులో రసాయన కర్మాగారాల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ప్రభుత్వం కోరింది. ఈ కమిటీకి డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సహకారం అందించాలని ఆదేశించింది.మరోవైపు సిగాచి పరిశ్రమ వద్దకు మంత్రి దామోదర రాజనర్సింహ, ఆ పరిశ్రమ ప్రతినిధులు వెళ్లారు. ఘటనాస్థలం నుంచి శిథిలాల తరలింపు ప్రారంభమైంది. ఈ కమిటీలో బి.వెంకటేశ్వర్,(ఏమిరేట్ సైంటిస్ట్) చైర్మన్‌గా, ప్రతాప్ కుమార్ చీఫ్ సైంటిస్ట్, డా. సూర్యనారాయణ (రిటైర్డ్ సైంటిస్ట్), సంతోష్, సేఫ్టీ ఆఫీసర్ పూణె సభ్యులుగా ఉన్నారు. ఈ ప్రమాదంపై నెల రోజుల్లో దర్యాప్తు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 40 మంది మృతి చెందారని, 33 మందికి గాయాలైనట్టు కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంతో పాటు అన్ని రకాల బీమా ÷-లకెయిమ్‌లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇక, ఘటనాస్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఫ్యాక్టరీలో బీహార్, ఎంపి, ఎపి, ఒడిశా ప్రాంతాలకు చెందినవారు పని చేస్తున్నట్టు తెలిసిందని అన్నారు. యాజమాన్యంతో చర్చించి, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు, వికలత్వం సంభవించి విధులకు వెళ్లలేని వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడి పని చేసుకోగలిగిన వారికి ఐదేసి లక్షలు పరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈ దుర్ఘటనలో క్షతగాత్రులకు అయ్యే వైద్య ఖర్చులన్నీ నూటికి నూరు శాతం తమ ప్రభుత్వం భరిస్తుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుబాల్లోని పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యను అందిస్తామని తెలిపారు. తక్షణ సాయంగా మృతుల కుటుంబాలకు రూ. లక్ష, గాయపడిన వారికి రూ.50 వేలు జిల్లా కలెక్టర్ నిధుల నుంచి ఇస్తున్నట్టు సిఎం ప్రకటించారు.

## జైలునుంచి విడుదలైన వంశీ

**బెయిల్ రద్దు చేయాలని సుప్రీంలో పిటిషన్**
**ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన సుప్రీం**

**విజయవాడ,జులై 2(జై భీమ్ న్యూస్):**

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ విడుదలయ్యారు. బుధవారం విజయవాడ జైలు నుంచి వంశీ విడుదల అయ్యారు. నకిలీ ఇళ్లపట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో మధ్యాహ్నం వంశీ బెయిల్ ఆర్డర్ కాపీలతో విజయవాడ సబ్ జైలుకు ఆయన తరపు న్యాయవాదులు చేరుకున్నారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నాని, తలశిల రఘురామ్ కూడా సబ్ జైలు దగ్గరకు వచ్చారు. జైలు అధికారులకు వంశీ న్యాయవాదులు బెయిల్ ఆర్డర్ కాపీలను సమర్పించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే జైలు నుంచి బయటకు వచ్చారు. కాగా.. వివిధ కేసుల్లో దాదాపు 137 రోజులుగా వంశీ జైలులో ఉన్న విషయం తెలిసిందే. కాగా.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నకిలీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారంటూ వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ బెయిల్ కోసం నూజివీడు కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు వారాల క్రితమే వాదనలు ముగియగా.. మంగళవారం వంశీకి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే వంశీపై ఉన్న రెండు కేసుల్లో కూడా గత నెలలోనే ఆయనకు బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా నకిలీ ఇళ్లపట్టాల కేసులో బెయిల్ రావడంతో ఈరోజు వంశీ జైలు నుంచి విడుదలయ్యారు.మరోవైపు అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణకు వచ్చింది. అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఆదేశించిన సుప్రీం కోర్టు తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. అలాగే బెయిల్ రద్దు చేయాలన్న ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది.

## తమిళనాడులో పవన్‌పై కేసు

**మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు మాధవ్**

**విజయవాడ,జులై 2(జై భీమ్ న్యూస్):**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావిస్తామని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడు ప్రభుత్వం కేసు పెట్టడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే ఓటమి తథ్యమని పీవీఎన్ మాధవ్ తెలిపారు. తమిళనాడులోదుర్మార్గపు పాలన ఉందని విమర్శించారు. సనాతన ధర్మం నాశనం అయిపోవాలని, వేదాంగాలపైన నీచమైన ఆలోచన కలిగిన ప్రభుత్వం తమిళనాడులో ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విజయవాడలో జాతీయ హిందూ ధార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు, మాధవ్, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. అన్నామలైకి అండగా పవన్ కల్యాణ్ కూడా రంగంలోకి దిగారని చెప్పుకొచ్చారు. పవన్ కల్యాణ్, అన్నామలైకి తాము అండగా ఉంటామని పీవీఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి సూచించారు. ఉత్తరాదిలో చాలా దేవాలయాలు మద్యం, మాంస రహితంగా ఉన్నాయని వెల్లడించారు. తిరుమల, తిరుపతిలను కూడా మద్యం, మాంస రహితంగా చేయాలని కోరారు. తిరుమల తిరుపతిని పవిత్రంగా ఉంచి.. టెంపుల్ సిటీగా ప్రకటించాలని సూచించారు. అయోధ్యలాగా తిరుపతి తిరుమలను మద్యం, మాంస రహితంగా, అన్యమత ప్రచార రహితంగా చేయాలని అన్నారు. దేవాలయాల భూములు, ఆస్తులను సంరక్షించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి కోరారు.

## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోటు

**5691 మంది చేనేత కార్మికులకు లబ్ధి**
**పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి**

**హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్ధేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ధర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

## మాజీమంత్రి, గిరిజన నేత కవాసీ లఖ్మాకు సీతక్క పరామర్శ

**రాయపూర్ జైలుకు వెళ్లి పరామర్శ**
**కుట్రపూరితంగా కేసులు పెట్టారని విమర్శ**

**రాయపూర్,జులై 2(జై భీమ్ న్యూస్):**

చత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ సెంట్రల్ జైలులో ఆ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మాను మంత్రి సీతక్క పరామర్శించారు. మంత్రి సీతక్క వెంట ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్ ఇతర నేతలు జైలులో లఖ్మాను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. మాజీ మంత్రి ఆరు సార్లు ఎంఎల్ఎ, ఆదివాసీల అగ్రనేత కవాసీ లఖ్మాని అకారణంగా అరెస్టు చేశారన్నారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే లఖ్మాని బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తోందని ఆరోపించారు. నిరాధారమైన కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఏలాంటి సాక్షాధారాలు లేకుండానే తప్పుడు కేసులతో ఆరు నెలలుగా జైలులో పెట్టారని ఆరోపించారు. బస్తర్‌లో ఆదివాసీల గొంతుకగా ఉన్న లఖ్మా అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను బిజెపి ప్రభుత్వం బలవంతంగా తరిమి వేస్తోందని విమర్శించారు. ఆదివాసీల అణిచివేతలో భాగంగానే లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. కవాసీ లఖ్మా కుటుం బానికి కాంగ్రెస్ అండగా నిలుస్తోందన్నా. ఆయనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి.ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శుభ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటిస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్సిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్లు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటిస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణులు.


## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %&% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.




## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పొడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పొడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పొడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వామును నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోశ వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పొడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వామును కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

జై భీమ్ POWER OF PEOPLE

# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్టాల్లో మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.




# విశ్వంభర గ్రాఫిక్స్ హాలివుడ్‌కు అప్పగింత

తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.



# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

## నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం

బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.

# నటనను వదిలేశానంటూ రూమర్లు

## అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్

లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు..

'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.




HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM